క్లుప్తంగా

క్రీడా దుస్తులు పంపిణీ

నేరడిగొండ: మండలంలోని వడూర్‌లో వడూర్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. వీడీసీ చైర్మన్ మహేందర్, వ్యాపారస్తులు నాయిడి శంకర్, పాల రాజేశ్వర్, బుక రాములు, తీగల నవీన్, పాల సుధీర్‌లు క్రీడాకారులకు గురువారం జెర్సీలు అందజేశారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



మరమ్మతులు పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

కైలాస్‌నగర్: పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆదిలాబాద్ అర్బన్ మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్‌నగర్, బొక్కల్‌గూడ, స్వీపర్స్ కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మిషన్ భగీరథ నీటి సరఫరా తీరును పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడి నీటి సరఫరాపై ఆరా తీశారు. పట్టణ ప్రజలు తమ కాలనీ పరిధిలో ఎక్కడైన నీటి సమస్య తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

పోలీసు బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

తలమడుగు: మండలంలోని రుయ్యాడి, దేవాపూర్ గ్రామాల్లో గురువారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ముందస్తుగా, సీఆర్‌పీఎఫ్ బలగాలతో కవాతు చేపట్టినట్లు ఎస్సై ధనశ్రీ తెలిపారు. ఎవరైనా అసాంఘిక, అంవాంఛనీయ ఘటనలకు పాల్పడితే తన దృష్టికి తీసుకురాలని సూచించారు.

'బీజేపీని ఓడిస్తేనే పూలేకు అసలైన నివాళి'



నినాదాలు చేస్తున్న నాయకులు

ఎదులాపురం: మతంం ఆధారంగా విభజిస్తూ, రాజ్యాంగాన్ని మార్చి మనువాదన్ని ప్రవేశపెట్టాలని చూస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే మహాత్మా జ్యోతిబా పూలేకు నిజమైన నివాళి అని టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొడసం భీంరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన రచించిన గులాం గిరి పుస్తకంలో మనువాదం ఈ దేశానికి ప్రమాదమని హెచ్చరించడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్, ఆశన్న, అగ్గిమల్ల స్వామి, మంజుల పాల్గొన్నారు.

సాధనశూరుల విన్యాసాలు

కుంటాల: మండల కేంద్రంలో గురువారం కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూర్ కుచెందిన సాధన శూరుల విన్యాసాలు అలరించాయి. ఈసందర్భంగా మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు. ముక్కు నుంచి నీళ్ల పట్టించి నోటి నుంచి పైపు ద్వారా బయటకు పంపడం, అగ్నిస్తంభన, బానసాధన, ఇటుక, సుద్దపొడిని నీళ్లలో కలిపి తిరిగి యథావిధిగా తయారు చేయడం వంటి విన్యాసాలు ప్రదర్శించారు. సాధన శూరుల టీం సభ్యులు చింతకింది మహేందర్, కిరణ్, జగదీశ్వర్, రాజు, రమేశ్, సాయికృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో గురువారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్కిల్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. నిర్వాహకులు సాయికుమార్, బొండ భోజన్న మాట్లాడుతూ విజేతలకు ఈనెల 14న ప్రముఖుల చేత బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యవజన సంఘం అధ్యక్షులు కొండ రవి, కోశాధికారి వినోద్, ప్రణయ్, అంకం శ్రీనివాస్, వెంకాయి శ్రీనివాస్, శబరి, జ్ఞానేశ్వర్, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే



నార్నూర్: ఆలింగనం చేసుకుంటున్న ముస్లింలు



బేల: శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ జెడ్పీటీసీ

ఘనంగా రంజాన్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యే ప్రార్థనలు చేశారు. కులమతాలకు అతీతంగా ఒకొరికిఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముస్లింకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఈద్గా వద్ద ప్రార్థన చేస్తున్న ముస్లింలు



తాంసి: గోట్కూరిలో..



సిరికొండ: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గుడిహత్నూర్: పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ గౌస్ ఆలం



నేరడిగొండ: వడూర్‌లో..



తలమడుగు: అలింగనం చేసుకుంటున్న నాయకులు



నేరడిగొండలో..



ఆలింగనం చేసుకున్న కంది శ్రీనివాసరెడ్డి



ఇచ్చోడ: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

తీరు మారలే.. తిప్పలు తీరలే





ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. రైతులు, వ్యాపారులు కూరగాయాల విక్రయాలు చేపట్టేందుకు ప్రత్యేకంగా మడిగెలను నిర్మించారు. కానీ మార్కెటింగ్ అధికారుల నిర్లక్ష్యంతో అవి అలంకారప్రాయంగా మారాయి. ఫలితంగా రైతులు రైతుబజార్ ఎదుట, లోపల ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ విక్రయాలు జరుపుతున్నారు. దీంతో వాహనాల పార్కింగ్‌కు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

– సాక్షి, ఫొటోగ్రాఫర్ ఆదిలాబాద్

ఇంద్రాదేవి ఆలయాన్ని అభివృద్ధి చేయాలి



మాట్లాడుతున్న ఆదివాసీ సంఘాల పెద్దలు

ఇంద్రవెల్లి: ఆదివాసీల ఆరాధ్యదైవం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయం అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపూరావ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయ కమ్యూనిటి హాల్‌లో రాయిసెంటర్ల సార్‌మేడిలు, పటేళ్లతో సమావేశమయ్యారు. ఆలయంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి భక్తులకు ఎలాంటి లోటు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఏప్రిల్ 20న నిర్వహించే అమరవీరుల సంస్మరణ దినోత్సవం, కుమురం భీం విగ్రహావిష్కరణ, అమరవీరుల స్తూపానికి అదనంగా ఎకరంపై భూమిపై ఆదివాసీ పెద్దలతో చర్చించారు. అమరవీరుల స్తూపానికి ప్రస్తుతం ఎకరం భూమి ఉందని, ప్రభుత్వం ఇంకో ఎకరం భూమిని కొనుగోలు చేసి స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పటేళ్లు మడావి ఇంద్రుపటేల్, మెస్రం వెంకట్‌రావ్ పటేల్, మెస్రం చిన్ను పటేల్, కొట్నాక్ దేవ్ షావ్, తొడసం నాగోరావ్, కుడ్మెత గోద్రు, చహకటి నాగోరావ్ పాల్గొన్నారు.

ఇసుక తరలింపుపై ఆందోళన



టిప్పర్ల ఎదుట బైఠాయించిన ఆదివాసీలు, యూత్ సభ్యులు

బేల: మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని కొబ్బాయి గ్రామ శివారులోని వాగులో అక్రమ ఇసుక తరలింపుపై గురువారం ఆదివాసీలు, స్థానిక యూత్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో పెసా చట్టానికి విరుద్ధంగా చేపడుతున్న అక్రమ తవ్వకాలపై తహసీల్దార్ నిర్లక్ష్యం వీడాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గేడం మనోజ్ మాట్లాడుతూ.. వాగులో వారం రోజులుగా పెద్ద పెద్ద ఇసుక తవ్వకాలు జరుగుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇసుకను టిప్పర్ల ద్వారా మహారాష్ట్రలోని నేషనల్ హైవే పనులకు తరలిస్తున్నారని అన్నారు. వెంటనే అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిప్పర్ల ఎదుట బైఠాయించిన ఆదివాసీలకు, నేషనల్ హైవే నిర్వాహకులు మధ్య వాగ్వాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను సముదాయించి, బేల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

తేనెటీగల బాధితులను ఆదుకోవాలి



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



పరామర్శిస్తున్న కంది శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: బేల మండలంలోని దౌన గ్రామంలో తేనెటీగల దాడిలో గాయపడిన ఉపాధిహామీ కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యమందించాలని ఆదేశించారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, నాయకులు అయ్యన్నగారి భూమయ్య, భోయర్ విజయ్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ కూలీలను విస్మరిస్తున్నాయని మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తేనెటీగల బాధితులను పరామర్శించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఉపాధిహామీ కూలీల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామన్నారు. ఆయన వెంట నాయకులు ఇజ్జగిరి నారాయణ, యాసం నర్సింగరావు, సతీష్, భూమన్న, రాజేశ్, రమేశ్, పాల్గొన్నారు.

కంది శ్రీనివాస్ పరామర్శ

ఆదిలాబాద్‌టౌన్: బేల మండలం రేణిగూడ అటవీ ప్రాంతంలో తేనెటీగల దాడిలో గాయపడి జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధిహామీ కూలీలను గురువారం కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్ దర్శనాల లక్ష్మణ్, కొండ గంగాధర్, దర్శనాల చంటి, రాజ్ మహమ్మద్, పోరెడ్డి కిషన్, దేవిదాస్ ఉన్నారు.

అన్నదానం

నేరడిగొండ: మండలంలోని వాంకిడి గ్రామస్తులు గురువారం ఆదిలాబాద్ వైపు నుంచి తాడ్వాయికి శబరిమాత భక్తులు కాలినడన వెళ్తుండగా భక్తులకు గ్రామస్తులు అన్నదాన నిర్వహించారు. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భక్తులకు అన్నదానం చేశారు.

నేడు శతచండీ యాగం



మాట్లాడుతున్న కిషన్ మహరాజ్

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని దుర్గానగర్‌లోని నవశక్తి దుర్గామాత మందిరంలో ఈనెల 12 నుంచి శతచండీ యాగం నిర్వహిస్తున్నట్లు ఆయన పూజారి కిషన్ మహరాజ్ తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో మాట్లాడారు. మూడు రోజుల పాటు కొనసాగే శతచండీ యాగంలో 108 హోమ గుండాలతో తిరుపతి వేదపండితులచే పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రోడ్డుపైనే మురుగు



ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌక్ సమీపంలో జీసీసీ పెట్రోల్ బంక్ ఎదుట వడగామ్ రోడ్డుపై మురుగునీరు చేరడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జ్యోతిబా పూలేకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ఆత్రం సక్కు, జోగు రామన్న



పూలే విగ్రహావిష్కరణ పాల్గొన్న ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న మాలీ సంఘం నేతలు

ఆదిలాబాద్‌రూరల్: సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే దంపతులను 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వారి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ప్రారంభించిందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డిలు అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకోని జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ ఆవరణలో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి, దుర్గం శేఖర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో మార్పు..

మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను ఉన్నతమైన విద్యతోనే సాధించవచ్చని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ ఆవరణలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, రోకండ్ల రమేశ్, విజ్జగిరి నారాయణ, యాసం నర్సింగరావు, రాజన్న, సంద నర్సింగ్, ధమ్మపాల్, రాంకుమార్, ఆశన్న, శ్రీనివాస్, ఆసీఫ్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో

సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో గల మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, నాయకులు బొజ్జ ఆశన్న, అగ్గిమల్ల స్వామి, తదితరులు ఉన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: స్త్రీ విద్య, మహిళా సాధికారిత, సామాజిక న్యాయం కోసం మహాతా జ్యోతిబా పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే పిలుపునిచ్చారు. సంఘ సంస్కర్త, సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సాంబన్న షిండే, సతీష్ గురుఙులే, చంద్రశేఖర్ అంబేకర్, శ్రీను గురునులే, అనిల్ కొట్రంగే, భాస్కర్ ప్రధాన్ పాల్గొన్నారు.

తాంసి: అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, మాలీ సంఘం అధ్యక్షుడు ఆశన్న, శ్రీనివాస్ గౌడ్, అశోక్, ఉమేష్, అరుణ్, రమేశ్ పాల్గొన్నారు.

తలమడుగు: మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన బాటలో పయనించి, ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూకుంటి క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శ నిమ్మల గజానాథ్, రమేశ్, దేవన్న, రాకేశ్, గంగన్న, ఆనంద్, రవి, సంటి, సూర్య ప్రకాష్, నారాయణ, వేణు, దీపక్, రవి, నరేశ్, శంకర్, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కేంద్ర పథకాలే బీజేపీని గెలిపిస్తాయి'



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ సంక్షేమ పథకాలే బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తాయని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. గురువారం కైలాస్‌నగర్ కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆమె వెంట నాయకులు రాకేశ్, కాంత, అనిల్, పవన్, రాహుల్, దామోదర్, దీపక్ పాల్గొన్నారు.